# రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

### - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 17, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10



# మారనున్న రంగారెడ్డి జిల్లా రాజకీయ సమీకరణాలు

### - ఆమనగల్ కొత్త అసెంబ్లీ అయ్యేనా?

తలకొండపల్లి/ఆమనగల్ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోనున్నాయనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.కేంద్ర స్థాయిలో చేపట్టబోయే డీలిమిటేషన్ ప్రక్రియతో జిల్లాలోని ప్రస్తుత నియోజకవర్గాల రూపురేఖలు తారుమారు కావడం ఖాయం అన్న అభిప్రాయం బలపడుతోంది.ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం అటు నాగర్‌కర్నూల ్,ఇటు రంగారెడ్డి జిల్లాలోనే కొనసాగుతుంది.అయితే కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి,ఆమనగల్,మాడ్గుల్,కడ్తాల్ మండలాల రంగారెడ్డి జిల్లాలో ఉండడంతో ఆశావాదులు,ప్రజలు ఆమనగల్




# కొండాపూర్ ఆస్పత్రి నీ ఆకస్మిత తనిఖీ



### -ఆరోగ్యశాఖ కమిషనర్ సంగీత నారాయణ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా కొండాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆరోగ్య శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె తెలంగాణ డయాగ్నస్టిక్ జిల్లా హక్కు అందిస్తున్న పరీక్షలకు సంబంధించి క్షుణ్ణంగా వైద్యులచే సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు 134 వైద్య పరీక్షలు సకాలంలో నిర్వహించి సరైన సమయంలో రిపోర్టులు అందించాలని ఆమె ఆదేశించారు అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని ఆసుపత్రుల మాతా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రతి గర్భిణీకి ఎం సి హెచ్ పోటోల్లో నమోదు చేసి వారిని ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు జిల్లాలు అసంత్రి అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు మధుమేహం సంబంధించిన రోగులకు సరైన మందులు మరియు ఫాలోఅప్ నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు అదేవిధంగా వికలాంగులు ఆస్పత్రులకు సౌకర్యంగా వెళ్లేందుకు రైలింగ్ ర్యాంపు,వీల్ చైర్లు ఇదిగా ఉండాలని,

# వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ ఓ సి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





# నారీ శక్తి వందన్ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

# కొండాపూర్ ఆస్పత్రి నీ ఆకస్మిక తనిఖీ

## -ఆరోగ్యశాఖ కమిషనర్ సంగీత నారాయణ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కొండాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆరోగ్య శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ డయాగ్నస్టిక్ జిల్లా హక్కు అందిస్తున్న పరీక్షలకు సంబంధించి క్షుణ్ణంగా వైద్యులచే సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు 134 వైద్య పరీక్షలు సకాలంలో నిర్వహించి సరైన సమయంలో రిపోర్టులు అందించాలని ఆమె ఆదేశించారు అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని ఆసుపత్రుల మాతా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రతి గర్భిణీకి ఎం సి హెచ్ పోటోల్లో నమోదు చేసి వారిని ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు జిల్లాలు అసంత్రి అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు మధుమేహం సంబంధించిన రోగులకు సరైన మందులు మరియు ఫాలోఅప్ నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు అదేవిధంగా వికలాంగులు ఆస్పత్రులకు సౌకర్యంగా వెళ్లేందుకు రైలింగ్ ర్యాంపు, వీల్ చైర్లు ఇదిగా ఉండాలని, వర్షపునీటి సేకరణ గొయ్యి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు. బస్తీ దవఖానాల్లో ఏర్పడ్డ వైద్యుల కాళీ పోస్టులను, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను యూపీఎస్సీలలో ఐసిటీ సెంటర్లలో వెంటనే భర్తీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు. అలాగే కొండాపూర్ లోని నిర్మాణంలో ఉన్న గ్రామకేర్ సెంటర్ ను కమిషనర్ పరిశీలించారు. ఈ విధంగా కమిషన్ కమిషనర్ మాట్లాడుతూ... జిల్లాలోని 30% ఆసుపత్రులు జాతీయ నాణ్యతా ప్రమాణాలు ఆమోదం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి మరియు కొండాపూర్ డిసిహెచ్ఎస్ డాక్టర్ అనురాగిణి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ చంద్ర కృష్ణ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ బస్తీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన నాయకులకు సన్మానం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి) :** న్యూ బోయిన్‌పల్లి వార్డ్ ఒకటి పరిధిలోని పెద్ద తొకట్టా చింతల్ బస్తీలో నిర్మించిన డా. బి. ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వ్యక్తిగత వనరులతో సహకారం అందించిన నాయకులను షెడ్యూల్డ్ కాస్ట్ యువజన సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ బోర్డు సభ్యులు జక్కుల నరసింహ రెడ్డి , మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ని సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు. దశాబ్దాలుగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం వారు నిరంతరం కృషి చేస్తూ స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా దీన్ని సాకారం చేయడానికి అంకితభావంతో పనిచేశారని సంఘం సభ్యులు కొనియాడారు. స్థానిక ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు.

# తెలంగాణ సమాజానికి బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి

## -బీఆర్ఎస్ నాయకుడు మంచర్ల శ్రీనివాస్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సమాజానికి బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని దేశ విభజనతో పోల్చడం చరిత్రను తప్పుదోవ పట్టించే చర్యగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం అనేది ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితమని, వేలాది మంది అమరవీరుల త్యాగాలతో సాధించిన స్వాభిమాన సంకేతమని శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాంటి గొప్ప చరిత్రను వక్రీకరించేలా మాట్లాడటం తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ పరిధిలో, పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేస్తూ, దీనిపై సరైన అవగాహన లేకుండా బీజేపీ ఎంపీ ఈ వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. బీజేపీ నాయకులు తెలంగాణపై అపోహలు సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు చెందిన బీజేపీ ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ వ్యాఖ్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే బీజేపీ పార్టీ తన అధికారిక వైఖరిని వెల్లడించాలని కోరారు. లేకపోతే ప్రజాస్వామ్య మార్గంలో తెలంగాణ ప్రజలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరిస్తూ, తెలంగాణ గౌరవంపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# మోండా డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం మోండా డివిజన్‌లో రూ. 28 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మోండా డివిజన్‌లో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి డీసీ డాకు నాయక్, ఏఈ వరుణ్ దేవ్, సందీప్, గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, ధనలక్ష్మి, శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ప్రమాదం

**-ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**-శంషాబాద్ టాపిక్ ఏసిపి నాగభూషణం**

**-సోషల్ మీడియాలో మహిళలు పర్సనల్ ఫోటోలు అప్లోడ్ చేయద్దు**

**-సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి**

**-శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి**

**-శంషాబాద్ లో 99 రోజుల ప్రణాళికలో భాగంగా శంషాబాద్ లో 3వ విడత అరైవ్ ఢ అలైవ్ కార్యక్రమం**

**-పాల్గొన్న శంషాబాద్ ట్రాఫిక్ ఏసీబీ నాగభూషణం, శంషాబాద్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో మున్ని, తహసిల్దార్ రవీందర్ దత్, ఎంపీఓ రమేష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ప్రమాదం అవుతుందని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం పేర్కొన్నారు.

గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా 3వ విడత అరైవ్ ఢ అలైవ్ కార్యక్రమంలో పాల్గొని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీబీ నాగభూషణం, శంషాబాద్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో మున్ని, తహసిల్దార్ రవీందర్ దత్, ఎంపీఓ రమేష్ గౌడ్ ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రశాంతంగా ఇంటికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని, అదేవిధంగా ఎనకాల కూర్చున్న వ్యక్తి కూడా ఎలిమెంట్ పెట్టుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మరణించే అవకాశాలుంటాయి అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడుపుతూ ఓవర్ టెక్ చేయాలంటే కేవలం రైట్ సైడ్ నుంచి ఓవర్ టెక్ చేయాలి అన్నారు. రాంగ్ గ్రూప్లో వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్ చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ వాహనం ఇస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే నడిపిన వారే కాకుండా రోడ్డుపై వెళ్తున్న వారి కూడా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉందని, మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంట్లో ఉన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చేటప్పుడు వారిని గమనిస్తూ ఉండాలి అన్నారు. సెల్ ఫోన్ నెంబర్ కి అన్ని బ్యాంకు అకౌంట్ తో పాటు ఆధార్ కార్డు లింకు అయ్యాయని, పిల్లలు వాళ్ళు గేమ్ ఆడుతుండగా అందులో అందులో వచ్చిన ఆప్షన్ క్లిక్ చేయడం వల్ల, ఆ ఫోన్లో గూగుల్ పే లో ఉన్న 4.50 లక్షలు పోగొట్టుకోవడం జరిగిందని గుర్తు చేశారు. సోషల్ మీడియాలో కూడా మహిళలకు సంబంధించిన యువతులకు సంబంధించిన పర్సనల్ ఫోటోలను అప్లోడ్ చేయొద్దన్నారు. సైబర్ నేరగాళ్లు ఆ పోటోలు మార్ఫించేసి తమకే పంపి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఫైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒకవేళ సైబర్ నేరగాలతో మోసపోతే డబ్బులు పోతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు యువకులు బానిసలు కాకూడదన్నారు. ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించినట్లు తెలిస్తే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్స కోసం రూ. 2 లక్షల ఎల్ ఓ సి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం చింతల్ బజార్ ప్రాంతానికి చెందిన పోనుగంటి మనోహర్ కుమారుడు కార్తీక్‌కు వైద్య చికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ. 2 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అందజేశారు. నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కార్తీక్‌కు సహాయం అందించాలని ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా దరఖాస్తు చేయగా ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల ఎల్ ఓ సి మంజూరు అయింది. గురువారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్తీక్‌కు ఎల్ ఓ సి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్తీక్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన వైద్య సహాయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందిస్తోందని తెలిపారు.

## కూల్చివేసిన డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ పునర్నిర్మించాలి: ఎమ్మెల్యే గణేష్‌కు జంపన ప్రతాప్ విజ్ఞప్తి



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల సమయంలో ప్రభుత్వ ఆస్తులు, కమ్యూనిటీ హాళ్లు, డ్రైనేజీలు కూల్చివేయబడుతున్న నేపథ్యంలో వాటిని పునర్నిర్మించే విషయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టి సారించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కోరారు. ఈ సందర్భంగా బోయినపల్లి పంప్ హౌజ్ వెనుక ఉన్న నేతాజీ నగర్ ప్రాంతంలో హెచ్ఎండీఏ అధికారుల చర్యల వల్ల కూలిపోయిన డ్రైనేజీని, అలాగే రోడ్డు విస్తరణలో కనుమరుగుకానున్న కమ్యూనిటీ హాల్‌ను జంపన ప్రతాప్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంప్ హౌజ్ నిర్మాణంతో పాటు డ్రైనేజీ లైన్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పనులు చేపట్టలేదని అన్నారు. అలాగే రోడ్డు విస్తరణలో తొలగించబడుతున్న కమ్యూనిటీ హాల్ స్థానంలో కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మించడంతో పాటు ప్లే గ్రౌండ్‌లో వ్యాయామశాల, జిమ్ రూమ్, కంప్యూటర్ సెంటర్ నిర్మించేలా హెచ్ఎండీఏ అధికారులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్లే గ్రౌండ్‌లో కొత్త నిర్మాణాలు పూర్తయ్యాక మాత్రమే పాత నిర్మాణాలను కూల్చివేయాలని సీఈఓ, డీఈఓ అధికారులు హెచ్ఎండీఏ అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, మౌలా, కరణ్ సింగ్, సాయిబాబా యాదవ్, సత్యనారాయణ, సురేష్, జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సిమెంటు రోడ్డుకు మోక్షం



**ఉప్పల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** వి ఎస్ టి కాలనీ రేణుక ఎల్లమ్మ గుడి ముందున్న రెండు వీధుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల కొరకు సుమారు రెండు సంవత్సరాల క్రితం 20 లక్షల రూపాయల నిధులు అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మంజూరు చేయించడం జరిగింది. డ్రైనేజీ సమస్యలు ఉండటం వల్ల సిమెంటు రోడ్లు ప్రారంభించలేకపోయాము డ్రైనేజీలు మంజూరు కాకపోవడంతో మంజూరైన నిధులు సంవత్సరం పూర్తి అవడంతో నిధులు తిరిగి వెనక్కి వెళ్లడం జరిగింది ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో రెండు వీధుల్లో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయడం జరిగింది 20 లక్షల రూపాయలు నిధులు వెనక్కి వెళ్లినవి ఎమ్మెల్యే సహకారంతో తిరిగి తీసుకొని రావడం జరిగింది. గుడి ముందు రోడ్డు ఇప్పటికే పూర్తి చేయ డం జరిగింది గురువారం పక్క వీధిలో కూడా సిమెంటు రోడ్డు అనేక సమస్యలను అధిగమించి బస్తీలో ఉన్న అందరి కోరిక మేరకు వారు అనుకున్నట్టుగా సిమెంటు రోడ్డు వేయడం జరిగింది ఈ సందర్భంగా సిమెంటు రోడ్డు నిర్మాణానికి బోగర్భ డ్రైనేజీ నిర్మాణానికి సహకరించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు బస్తీ వాసులు శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సువర్ణ సుగుణాకర్ రావు వాసు రోహిత్ రాము చింటూ విష్ణువర్ధన్ షాజర్ పీటర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ సంఘసేవకుడు ఎస్.వి. పృథ్వినాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

### - అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి):** ప్రముఖ సంఘసేవకుడు, లయన్స్ క్లబ్ ప్రతినిధి ఎస్. వి. పృథ్వినాథ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పృథ్వినాథ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వినాథ్ కుటుంబ సభ్యులు బాపూజీనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని జంపన ప్రతాప్ ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పృథ్వినాథ్ కుటుంబ సభ్యులు అనిల్, సునీల్, అమృత, ప్రేమ్, అజిత్, సాయిబాబా యాదవ్, శ్రీకాంత్, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి. హెచ్. ఈ. ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా కోట్లాది మహిళల ఆశయాలకు ప్రతిరూపమని,ఇది భారత రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. గతంలో మహిళా సాధికారతపై మాటలు మాత్రమే వినిపించగా,అమలు చేయడానికి ధైర్యం చూపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ గారేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేపట్టిన బేటీ బచావో–బేటీ పడావో,ఉజ్వల యోజన,స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన,జనధన్ యోజన వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరమైన బలాన్ని అందించిందని పేర్కొన్నారు. నేడు మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార రంగాల్లో రాణిస్తూ,ఆర్థిక స్వావలంబన సాధిస్తూ, నాయకత్వ స్థానాలకు ఎదుగుతున్నారని అన్నారు. నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా కల్పించిన 33% రిజర్వేషన్‌తో మహిళలు చట్టసభల్లో నిర్ణయాధికారులుగా ఎదిగి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించబోతున్నారని, ఇది మహిళల అభివృద్ధి నుంచి మహిళా నేతృత్వంలోని అభివృద్ధి వైపు దేశాన్ని తీసుకెళ్తున్న మహత్తర అడుగు అని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నుంచి ఆర్థిక స్వాతంత్ర్యం, అక్కడి నుంచి నాయకత్వం వరకు సమగ్ర ప్రగతిని సాధించే దిశగా ఈ నిర్ణయం మార్గదర్శకంగా నిలుస్తుందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు,మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో 9వ రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల సమ్మె

### విద్యుత్ ఆర్టిజన్ల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సంపూర్ణ మద్దతు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె నిరసన కార్యక్రమం 9వ రోజుకు చేరింది. విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మరియు శివరాంపల్లి విద్యుత్ సబ్–స్టేషన్ వద్ద జరుగుతున్న ధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న ఆరు ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం వారు చేస్తున్న పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థలో సేవలందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, నాయకులు అర్చన జైప్రకాష్, శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్, హైమద్ పటేల్, మైలర్‌దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, కొంపల్లి జగదీష్, ఎడ్లకడి సూర్యం, జె సునీల్, రామకృష్ణ, అశోక్ కుమార్, అరుణ్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, రిషి, హర్షత్ విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న పురస్కారం అందుకున్న కొరపాక అంజి మాదిగ

### డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో గౌరవం సామాజిక సేవలకు గుర్తింపుగా పురస్కారం అందించిన ఉత్సవాల కమిటీ



**ఉప్పల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొరపాక అంజి మాదిగ దళిత రత్న పురస్కారం అందుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేస్తూ సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన ప్రయాణాన్ని గుర్తించి, మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత బహుజన పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారుఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్. వై. అశోక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని కొరపాక అంజి మాదిగ పేర్కొన్నారు.

## నారి శక్తి వందన్ కార్యక్రమంలో కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** నారీ శక్తి వందన్' మహిళలకు శాసనసభ నుండి పార్లమెంటు వరకు 33% రిజర్వేషన్ కు మద్దతుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలోని చందానగర్ అంబేద్కర్ విగ్రహం నుండి బిహెచ్ఇయల్ చౌరస్తా వరకు జరిగిన పాదయాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి. రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. రవికుమార్ యాదవ్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రాంచందర్ రావు,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,అసెంబ్లీ, డివిజన్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నర్కుడ గ్రామ అభివృద్ధికి కృషి

**-నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**

**- నర్కుడలో 20 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ శేఖర్ యాదవ్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** నర్కుడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామంలో మౌలిక వస్తువుల కల్పనకు నిరంతరం కృషి చేస్తూ, గ్రామంలో ఉన్న అన్ని వార్డులలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీటి సమస్య లేకుండా నూతన నీటి పైపులైన్లను వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామం అభివృద్ధి కొరకు నిరంతరం కట్టుబడి ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, రాజు, లింగం నవీన్,బుర్కుంట నగేష్, పర్వతం వినోద్, రక్షిత్ గౌడ్, గణేష్,శ్రీకాంత్ గౌడ్, నాయకులు అశోక్, శ్రీనివాస్,నీరటీ కృష్ణ, గుండాల విశ్వనాథం, కుమార్ గౌడ్, ప్రభు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో రాగి అంబలి పంపిణీ చేసిన వద్దే సాయి




**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద గ్రామనికి చెందిన వద్దే సాయి తన జన్మదినం సందర్భంగా ప్రజలకు రాగి అంబలిని గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ యువ నాయకులు వారణాసి వెంకటేష్ మాట్లాడుతూ..ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. వేసవిలో చలివేంద్రం ఎర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్‌ను అభినందించారు. అనంతరం వద్దే సాయికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాయపల్లి సర్పంచ్,సుధాకర్,తిరుమణి రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,రమేష్ యాదవ్,ఇస్మైల్, సుల్తాన్,మొగిలి చేట్టి లింగం,గోదా జంగయ్య,సాయి,ఆరిఫ్,సతీష్ చారి,షాఫీ,పృద్వి,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య నగర్ లో రెండు రోజులుగా ఆగిపోయిన మంజీరా నీటి సరఫరా

**- వాటర్ వర్క్స్ డిజీఎం ను కలిసిన అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోడల నర్సింహ్మా సాగర్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి,అంజయ్య నగర్ కాలనీవాసులు గత రెండు రోజులుగా అంజయ్య నగర్ కాలనీలో మంజీరా వాటర్ సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం మీద కాలనీవాసుల నీటి కష్టాలను చూసి అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోడల నర్సింహ్మా సాగర్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి,మేనేజర్ విక్రం రెడ్డి ని కలవడం జరిగినది. గత రెండు రోజులుగా కాలనీలో పూర్తిగా నీటి సరఫరా ఆగిపోవడం జరిగిందని డీజిఎం దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అధికారులకు క్లుప్తంగా వివరించటం జరిగింది. దాదాపుగ 20ఏళ్ల కింద పైప్ లైన్లను వేయటం జరిగింది కొత్త పైప్ లైన్ వేయాలని డిజియం కు విన్నవించడం జరిగింది. కొత్త పైపులైన్ శాంక్షన్ అయ్యేంతవరకు ఒక బూస్టర్ ని అమర్చవలసిందిగ మేనేజర్ కి తెలియజేయడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ నెల రెండు నెలల్లో మీకు ఒక బూస్టర్ ని అమర్చడం జరుగుతుంది అని ఆయన తెలియజేయడం జరిగింది. నీటి సరఫరా అంతరాయానికి కారణమును కాలనీవాసులకు తెలియజేసిన డిజియం నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామని మాట ఇవ్వడం జరిగినది. నిరంతరంగా నీటి సరఫరా కొనసాగాడానికి తగిన చర్యలు తీసుకొని ఈ వేసవికాలము ముగిసే వరకు ఎలాంటి అవాంతరాలు జరగకుండా నీటి సరఫరా చేస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉడత ప్రవీణ్ గుప్తా, నాయకులు మన్యంకొండ సాగర్,సాగర్ చౌదరి,దిండితిరుపతయ్య సాగర్,గడ్డపారరవీందర్ సాగర్,ఆంధ్ర శీను,రాము యాదవ్,వేలాద్రి,కృష్ణసాగర్, చిన్నసాగర్,సంగమేశ్వర్ గుప్తా,రవిగుప్తా,సుబేదా బేగం,కార్తీక్,యశ్వంత్,ప్రసాదు,రాజ్ కుమార్,బాలు సాగర్,అబ్బాస్,మల్లేష్,గణేష్ సాగర్,సూరరాజుసాగర్,డి సాయిబాబుసాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జన జాగారణ జాతర

**చిలుక నగర్ పాపన్న విగ్రహం దగ్గర పోస్టర్ ఆవిష్కరణలో గజ్జల సత్యరాజ్ గౌడ్**



**ఉప్పల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ నేతృత్వంలో పాపన్న విగ్రహం దగ్గర పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19 తేది నాడు,నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేయబోతున్న బీసీ జన జాగరణ జాతర కార్యక్రమనికి బడుగు బలహీన వర్గాలు ప్రజలు రావాల్సిందిగా మనవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ బిసి ఉద్యమ నేత నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంబటి జగదీష్ ముదిరాజ్, గోనె శ్రీకాంత్ ముదిరాజ్ పుప్పాల వెంకటేశ్వర్లు, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్, మాస్ అడ్వైజర్ జరిపోతుల నాగరాజుగౌడ్, దేవసాని బాలచందర్, జల్లి మోహన్, షేక్ మదర్, అల్తాఫ్, దన్ సాగర్, చంద్రశేఖర్ గౌడ్, విద్యాసాగర్, గోనే అంజయ్య, తెలంగాణ సంపత్, ఆలే నరేందర్, నాగార్జున, కావలి నరసింహ,ఎక్కల దేవి నర్సింలు ముదిరాజ్, గిర్మాజీ శ్రీనివాస్ చారి, మల్లం నరేష్ గౌడ్, నరసింహ చారి, కృష్ణనాయక్ చంద్రయ్య సార్, రాగిరి జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్, కటికం నర్సింగ్ రావు,నేర్ధం భాస్కర్ గౌడ్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 19 తేదీన జరగనున్న బీసీ జన జాగరణ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలను కోరడం జరిగింది. మనలో ఐక్యత భావం పెంపొందించడమే మన బీసీ నాయకుల అభివృద్ధి అని,42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమిస్తామని తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాల 10వ తరగతి సీబీఎస్ఈ( ) ఫలితాల్లో ఘన విజయం.




**ఉప్పల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ 16/4/26. ఇటీవల విడుదలైన పదో తరగతి సీబీఎస్ఈ (జదీూజు) ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ ఏడాది పాఠశాల తరపున పరీక్షలకు మొత్తం 150 మంది విద్యార్థులు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. కుమారి బి. అద్వితీయ 96%శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలలో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే జె . శ్రీతన్ రెడ్డి 96%, టి. రిషిక్ రెడ్డి 95% జి. శివ సాయి 95% ఉత్తీర్ణత సాధించి ఘన విజయాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం 33 మంది విద్యార్థులు 90% కంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ మాట్లాడుతూ విద్యార్థుల కఠోరశ్రమ ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం తరపున అభినందనలు తెలియజేశారు.

## జూనియర్ కాలేజ్ స్వంత భవన నిర్మాణంకై స్థలం కేటాయింపు



**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి గతంలో జూనియర్ కాలేజి మంజూరు కావడంతో స్వంత భవనం లేక తలకొండపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోనే కాలేజ్ విద్యార్థుల విద్యాభ్యాసం కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు పెద్దపీట వేస్తూ జూనియర్ కాలేజీల నిర్మాణాల కోసం సంబంధిత అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఆదేశాల జారీ చేశారు. దీంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తలకొండపల్లి తహసీల్దారు కే. రమేష్ కుమార్,ఆర్ఐ శ్రావణ్ కుమార్,సిబ్బందితో కలిసి ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి మండల కేంద్రములోని సర్వే నం:291లో గల 2.37 గుంటల భూమిని జూనియర్ కాలెజి నిర్మాణంకై కేటాయిస్తూ అట్టి స్థానాన్ని జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ మాధవరావుకు ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇటివల మండల సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ...జూనియర్ కాలెజి నిర్మాణాన్ని ప్రభుత్వంతో చర్చించి వెంటనే నిర్మాణం చేస్తామన్నారు. లేని యడల దాతల సహకారంతో కాలేజి భవనాన్ని నిర్మించి విద్యార్థులు అనుగుణంగా ఉండేలా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జూనియర్ కాలెజి కోసం స్వంత భవనానికి స్థలం కేటాయింపు,భవన నిర్మాణంకై ప్రోత్సాహం అందిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మండల ప్రజల నుండి ప్రసంశలు వెల్లువెత్తాయి. లాండ్ అలార్ట్ మెంటు కార్యక్రమంలో ఆర్ఐ శ్రవణ్ కుమార్,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆర్. మాధవ రావ్,అడ్మిషన్ డ్రైవ్ ఇంచార్జ షణ్ముఖ రెడ్డి,కృష్ణకాంత్,యాదయ్య,పరమేష్,విజయ్ కుమార్,శ్రీనివాస్,సంతోష్ కుమార్,మహేష్ తదితరులున్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి ఒఈ ) డైరీ ఆవిష్కరణకు పరమేశ్వర్ రెడ్డి కి ఆహ్వానం



**ఉప్పల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి ఒఈ ) డైరీ ఆవిష్కరణ ఈనెల 19వ తేదీన ఉప్పల్ భగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రెస్ క్లబ్(పి ఒఈ ) అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి బుధవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉప్పల్ చరిత్రలో మొదటిసారిగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ఏర్పడి డైరీ తీయడం అభినందనీయమన్నారు మీ క్లబ్బుకు అన్ని వర్గాల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్ మేడిపల్లి 10వ డివిజన్ పీర్జాదిగూడ లో బస్ షెల్టర్ల ఏర్పాటు

### డిపో మేనేజర్ (ణవీ) శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చిన తుంగతుర్తి రవి



**ఉప్పల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(వీవీజ) బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి మరియు 10వ డివిజన్ పీర్జాదిగూడలో వరంగల్ హైవేలో ఉన్న బస్టాప్ల వద్ద ప్రయాణికులు బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం వడదెబ్బలకు గురి కాకుండా బస్ షెల్టర్లను వెంటనే ఏర్పాటు చేయాలని ఉప్పల్ డిపో మేనేజర్ కు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్(ావీజ) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు అలాగే తాత్కాలికంగా ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో బస్టాప్ వద్ద షెల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, ఈ రెండు డివిజన్ ల పరిధిలో శిదిలావస్థ లో ఉన్న బస్టాప్ లను పునర్నిర్మించాలని, ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న చోట నూతన బస్టాప్ లను నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కవిడె కుమార్, సోమయ్య, నాగరాజు, శరత్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే 5న బిఎంఎస్, బిపిటిఎంఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి

### బిఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ శంషాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మహాధర్న వాల్ పోస్టర్ ను బిఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ విడుదలచేశారు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** మే 5న బిఎంఎస్, బిపిటిఎంఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని బిఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బేగం గార్డెన్ లో బి.ఎం.ఎస్ ఆటో ట్యాక్సీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యాతిథిగా బిఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్, జాతీయ ఉపాధ్యక్షురాలు గీతాసుని మే 5న హైదరాబాద్లోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్న వాల్ పోస్టర్ ను విడుదలచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 5వ తేదీన జరిగే మహాధర్న కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేసి ఆటో యూనియన్ సత్తా ఏంటో చూపించాలన్నారు. ప్రవేట్ రవాణా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన ప్రతి రవాణా కార్మికుని కుటుంబానికి 10 లక్షల పరిహారం అందించాలన్నారు. మరణించిన రవాణా కార్మికుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. సొంత ఇల్లు లేని డ్రైవర్లకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని, ప్రమాద బీమా, సహజ బీమా, ఆరోగ్యబీమా ప్రతి డ్రైవర్ కు అంద చేయాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పునరాలోచన చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్త ఆటో పర్మిట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్ల కొరకు ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని, మహిళా అటో మరియు క్యాబ్ డ్రైవర్లకు ప్రతేయక స్టాండ్స్ విశ్రాంతిగది, పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సలీం, ప్రయాజ్, రాజు, గౌస్, కృష్ణ, లడ్డు, శ్రీశైలం, లింగం, ప్రవీణ్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయపు అక్రమ కేసులకు భయపడేది లేదు!

### -న్యాయ వ్యవస్థపై విశ్వాసం చివరికి నిజం గెలుస్తుంది

### బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం 16 ఏప్రిల్ ప్రజా జ్యోతి:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక కౌన్సిలర్ల గెలుపుతో కలిగిన అక్కసుతో, కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్షసాధింపులో భాగంగా వేసిన అక్రమ కేసులు కారణంగా హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హాజరైన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మాట్లాడుతూ…"ఎన్ని అక్రమ కేసులు పెట్టినా… ఎన్ని ఒత్తిడులు తెచ్చినా… భయపడేది లేదు, బెదిరేది లేదు!" అని స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసంతోనే హాజరయ్యామని, నిజం చివరకు గెలుస్తుందని తెలిపారు. ప్రజా తీర్పును జీర్ణించుకోలేక అధికార దుర్వినియోగంతో కేసులు పెట్టడం కాంగ్రెస్ అసహన రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు. "మీరు వేసే అక్రమ కేసులు, చేసే అక్రమ పనులు అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారు… సరైన సమయంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని మంచిరెడ్డి హెచ్చరించారు.

## కొత్త చెరువులో నీటి హైసింథ్ తొలగింపు పనులను సమీక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

### -దోమల వ్యాప్తిని అరికట్టే దిశగా చర్యలు -- పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



**అల్వాల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** అల్వాల్లో కొత్త చెరువులో పెరిగిపోయిన నీటి హైసింథ్ (జల మొక్కలు) తొలగింపు పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సమీపంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ గణేష్‌తో పాటు సాజిద్, లింగా రెడ్డి, మహేందర్, పోచయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. చెరువులో విస్తృతంగా పెరిగిన హైసింథ్ కారణంగా నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ఇది పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, వెంటనే చర్యలు చేపట్టడం అత్యవసరమైందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చెరువులోని హైసింథ్‌ను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. పనుల పురోగతిని పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హైసింథ్ తొలగింపు ప్రక్రియను సమయానికి పూర్తిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితులు రాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణ మరియు పరిసరాల పరిశుభ్రత కాపాడడం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. చెరువుల పరిశుభ్రత కాపాడితేనే దోమల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా చెరువుల వద్ద చెత్త వేయకుండా సహకరించాలని, పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన ?

## శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** ఈ నెల 23వ తేదీన తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ… సర్వజీవులకు ప్రాణాధారమైన గంగ(నీరు) ను ఒంటికాలు పై కఠోరమైన తపస్సు తో దీవి నుంచి భువికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు అని అన్నారు. ఆ మహనీయుని జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. హైద్రాబాద్ రవీంద్రభారతి లో ఈ నెల 23 వ తేదీన నిర్వహించే జయంతి ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర, అంజయ్య నగర్ సంఘం ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, హఫీజ్పేట్ సంఘం గౌరవాధ్యక్షులు సాయిబాబా సగర, సంఘం నాయకులు విద్యాసాగర్, కిషోర్ సగర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దీప్తిశ్రీ నగర్ కాలనీలో వాటర్ కూలర్ విరాళం: మిరియాల ప్రీతమ్ సేవలకు ప్రశంసలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** దీప్తిశ్రీ నగర్ కాలనీ పార్క్‌లో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మిరియాల ప్రీతమ్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. వేసవి కాలంలో కాలనీ వాసులకు శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడి ంది. కలనీ అధ్యక్షుడు సీతారామయ్య చేతుల మీదుగా వాటర్ కూలర్ ప్రారంభోత్సవం జరిగి ంది. ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రాఘవరావు హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమానికి మహిళలు, యువత, పెద్దలు సహా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ…ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, మిరియాల ప్రీతమ్ చేస్తున్న సేవలను కొనియాడారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ…భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఆయన చేసిన ఈ మంచి పనికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రకాష్ వర్మ, రీటా, సునీల్ రాజు, రాజు హనుమంతరావు, రవి, కవి రాజ్, సుమన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీసుల "అరైవ్ అలైవ్" కార్యక్రమం

### -ట్రాఫిక్ రూల్స్ పాటిస్తేనే సేఫ్

### -సీఐ మధుసూదన్

**మేడ్చల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలు తగ్గుతాయని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ అన్నారు. గురువారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లిలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఆటో, అంబులెన్స్, హెవీ వెహికల్స్ డ్రైవర్లకు రోడ్డు నియమాలు, భద్రతపై సిఐ మధుసూదన్ అలాగే వారి సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకుంటే ప్రమాదం జరిగినప్పుడు అందుకు సంబంధించిన తీవ్రత తగ్గుతుందని తెలిపారు. రోడ్లపై వాహనదారులు వేగ పరిమితి వెలుపల డ్రైవింగ్ చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా అమాయకుల ప్రాణాలతో పాటు మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తికి కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లో ఆటో డ్రైవర్లు, అంబులెన్స్ డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి త్వరితగతిన ఆసుపత్రికి తరలిస్తే గాయపడిన వారికి ప్రమాద తీవ్రత తగ్గి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, కానిస్టేబుళ్లు డ్రైవర్లు పాల్గొన్నారు.



# సీబీఎస్ భారతీయ విద్యాభవన్ ఆత్మకూరి రామారావు పాఠశాల ప్రభంజనం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్ ఆత్మకూరి రామారావు పాఠశాల 2026 సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. విద్యార్థుల క్రమశిక్షణ,ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. ఈ ఫలితాల్లో జస్విత జంగమ 487 (97.4%) మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలవగా,బుర్రా లలిత కుమార్,యల్లమ్మగారి జస్వంత్ 485 (97%) మార్కులతో ద్వితీయ స్థానాన్ని, రాజ్ హర్షిత్ టి 484 (96.8%) మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సబ్జెక్టుల వారీగా చూస్తే, సంస్కృతం,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లో విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించడం విశేషం. ఇంగ్లీష్, తెలుగు భాషల్లో 99 మార్కులు, సైన్స్,సోషల్ సైన్స్‌లో 98 మార్కులు అత్యధిక స్కోరుగా నమోదయ్యాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు టాప్ స్కోర్ సాధించడం,పాఠశాల అందిస్తున్న ఆధునిక సాంకేతిక విద్యకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత నాయర్ మాట్లాడుతూ.. విద్యార్థుల అద్భుత



ప్రతిభను అభినందించారు. నాణ్యమైన విద్యాబోధన,సమష్టికృషివల్లనే ప్రతి ఏటా ఇలాంటి విజయాలు సాధిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని పాఠశాల మేనేజ్‌మెంట్ ఆకాంక్షించింది.

# ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయం- సంకేపల్లి సర్పంచ్ దేశ్పాండే శ్రీనివాస్



**శంకర్పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని సంకేపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గ్రామ సర్పంచ్ దేశ్పాండే శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజు 20 లక్షల హెచ్ఎండిఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సంకేపల్లి గ్రామంలో ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పరి రవి, మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ కావలి ఉమాదేవి గోపాల్, వార్డు మెంబర్లు తాళ్లపల్లి రుక్కమ్మ, కవగూడం మల్లేష్, తోకలి గోవర్ధన్, ఉప్పరి లావణ్య శ్రీనివాస్, తోకలి సబితా పరమేష్, గ్రామ నాయకులు బోగం సత్తయ్య, పత్తి నర్సింలు, మడేపు రామకృష్ణ, దయాకర్, భరత్ గౌడ్, మౌనిష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తులసివనం సమీపంలో ఆటో డ్రైవర్లకు అరైవ్ అలైవ్ అవగాహన

**- రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల పాత్ర కీలకం**

**- ఆటో డ్రైవర్లు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి... డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలి**

**- కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలు మరింత వేగం అందుకుంటున్నాయి. "అరైవ్–అలైవ్" కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీసులు గురువారం తులసివనం ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్రతి రోజూ వందలాది ప్రయాణికులను తీసుకెళుతుండటంతో, వారి భద్రతా బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ ఉండటం ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేశారు. వీటి లేమి వల్ల జరిగే చట్టపరమైన ఇబ్బందులు, ప్రమాదాల సమయంలో ఎదురయ్యే నష్టాలను కూడా వివరించారు. అదేవిధంగా డ్రైవర్ల ఆరోగ్యం కూడా రోడ్డు భద్రతలో కీలకమని పేర్కొంటూ, కంటి పరీక్షల అవసరాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు.




సరైన దృష్టి లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై కూడా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రహదారిపై ఇతర వాహనాల కదలికలను ముందుగానే అంచనా వేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఆటోలకు సైడ్ మిర్రర్లు అమర్చడం, వాటిని సరిగ్గా ఉపయోగించడం ద్వారా వెనుక నుంచి వచ్చే వాహనాలను గమనించడం సులభమవుతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి స్థానిక ఆటో డ్రైవర్లు మంచి స్పందన చూపారు. పోలీసులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రమాదాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

# నేటి యువతరానికి క్రీడలు సాధారణం...ప్రతిభ అసాధారణం

**- కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా అడ్డగుట్ట సొసైటీ, జేఎన్‌టీయూ పరిసర ప్రాంతంలో ఒక కీలక అడుగు పడింది. విల్సన్ ఆధ్వర్యంలో "9కే స్పోర్ట్స్ క్లబ్" ఘనంగా ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ క్లబ్‌ను ప్రారంభించి యువతకు ప్రోత్సాహం అందించారు. యువతకు కొత్త దిశ ఈ 9కే స్పోర్ట్స్ క్లబ్ ద్వారా యువతకు క్రీడలలో శిక్షణ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహంకంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు నిర్వాహకులు. కేవలం ఆటలకే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా అలవాటు చేయించడమే ముఖ్య ఉద్దేశ్యం. ప్రతిభను ప్రోత్సహించే వేదిక ఈ క్లబ్ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలవనుంది. స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రజల ప్రశంసలు... ప్రాంతీయ ప్రజలు, యువత ఈ కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని కోరుకుంటున్నారు. "క్రీడలు సాధారణం కావచ్చు... కానీ వాటిలో ప్రతిభ చూపడం అసాధారణం!" ఈ నినాదంతో ప్రారంభమైన 9కే స్పోర్ట్స్ క్లబ్, యువత భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపనుంది.



# రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, షాబాద్ దర్శన్, కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మాజీ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే చర్చలు

**- జలమండలి ఎండీతో సమావేశం.. సమస్యల పరిష్కారానికి హామీ**



**అల్వాల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** అల్వాల్ నియోజకవర్గంలో నెలకొన్న త్రాగునీరు,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయన ఈరోజు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి, ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తీవ్రంగా ఉన్న త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని హెడ్ కాలనీల ట్రంక్ మైన్ పనులకు ఇప్పటికే మంజూరైన నిధులను వెంటనే విడుదల చేసి, పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జలమండలి ఎండీ శ్రీ అశోక్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిగణిస్తూ, తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, తిరుపతి రావు, నర్సింగ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించి స్టేట్ మూడో ర్యాంక్ సాధించిన జానకి

**- జానకిని సన్మానించిన కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ**



**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** కష్టపడి చదివే తపన ఉంటే పేదరికం అడ్డుకాదని తూర్పతి జానకి నిరూపించింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దేవుని ఎర్రవల్లికి చెందిన తూర్పతి జానకి అమన్ గల్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆమె, ఇటీవల వెలువడిన ఫలితాల్లో బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఈ ప్రతిభతో తన గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చింది. జానకి సాధించిన విజయాన్ని గుర్తించి స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిని అభినందించడంతో పాటు, ప్రోత్సహించిన ఆమె తండ్రి యాదయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, సామ విఠల్ రెడ్డి, సాలె శేఖర్, చీర రమేష్, చీర శ్రీనివాస్, సిదిగిద్ద మహిపాల్ రెడ్డి, కరికే మహేందర్, జూలూరి నరేందర్ తదితరులు పాల్గొని జానకి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చల్లపల్లి బస్ స్టాప్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిరావు పూలే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల తొలగింపు పై ఆందోళన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** చర్లపల్లి బస్టాండ్‌లో గత నాలుగు రోజుల క్రితం ఏర్పాటు చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి సమయంలో తొలగించడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు మహనీయుల విగ్రహాల తొలగింపును ఆయన తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలని మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ ను కోరారు. మహనీయుల విగ్రహాలను తొలగించడం సమాజానికి అవమానం అని వెంటనే విగ్రహాలను పునఃప్రతిష్ట చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేసే వరకు విశ్రమించబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ ఘటనకు సంబంధించి అరెస్టు అయిన వారిని పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడి విడుదల చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

# అందరూ క్షేమం.. అందరికీ సంక్షేమం..

**- తలకొండపల్లి ప్రత్యేక అధికారి ఎంపీడీఓ కే.శ్రీకాంత్.**
**పట్టు పరిశ్రమలపై రైతులు దృష్టి సారించాలి**
**- రంగారెడ్డి జిల్లా ఏడీ నాగరత్నం**
**భూ భారతిలోని పెండింగ్ పైల్స్ అన్ని పూర్తి చేసాం**
**- తలకొండపల్లి తహసీల్దారు రమేష్ కుమార్.**
**రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలి**
**- తలకొండపల్లి సిఐ జానకిరామ్ రెడ్డి..**



**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి);** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తగు చర్యలు తీసుకోని తలకొండపల్లి మండలాన్ని అభివృద్ధి పథకంలో తీర్చిదిద్దేలే కృషి చేస్తామని తలకొండపల్లి ప్రత్యేక అధికారి ఎంపిడిఓ కే.శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం ఎంపిడిఓ శ్రీకాంత్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్స్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలను ఎంపీడీఓ శ్రీకాంత్ ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాల ద్వారా రక్షణ పొంది అందరూ క్షేమంగా ఉండాలని వారు భావించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏడి నాగరత్నం తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఏడీ నాగరత్నం మాట్లాడుతూ తలకొండపల్లిలోనే పట్టు పురుగుల పెంపకంతో రైతులు ముందంజలో ఉన్నారన్నారు. రైతులందరూ పట్టు పరిశ్రమలపై దృష్టి సాధించాలని కోరారు. ప్రభుత్వం నుండి సబ్సిడీలను ప్రజలకు వివరించారు. తహసీల్దారు మాట్లాడుతూ.. భూభారతిలో వచ్చిన పెండింగ్ ఫైల్స్ అన్ని కంప్లీట్ చేసి కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని వారు పేర్కొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డు పంపిణీలో తగు జాగ్రత్తలు తీసుకొని లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. సిఐ మాట్లాడుతూ వాహన చోదకులు హెల్మెట్ పెట్టుకోవడం నామోషీగా భావించకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడకం ద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడం వంటివి నివారించుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ వివరాలు వెల్లడించారు. ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం వారికి అందినప్పుడే ఫలితాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు మాట్లాడుతూ తలకొండపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏడి నాగరత్నం, మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దారు రమేష్ కుమార్, సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్ఐ కే.శేఖర్, ఎంపీవో లకపతి నాయక్, ఎంఈఓ చాంప్లా నాయక్, ఏఓ రేణుకా చక్రవర్తిని, ఎపీఎం రామస్వామి, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఆర్.మాధవరావు, హౌసింగ్ ఏఈ చక్రి, మిషన్ భగీరథ ఏఈ ప్రణీత్, మెడికల్ ఆపిసర్ డాక్టర్ స్నేహా, పశువైద్య అధికారి విజయ్ కుమార్, అంగనవాడీ సూపర్వైజర్ బాలమణి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ కోటీశ్వర్, అయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే రంగారెడ్డి తన నోటిని అదుపులో ఉంచుకోవాలి

**మంచిరెడ్డి కిషన్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం**
**బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ గౌడ్ భాష**
**గత ఎమ్మెల్యేలు ఎవరు ఈ భాషను ఉపయోగించలేదు**
**హామీలను నిలదీసే హక్కు ప్రతిపక్షానికి ఉంది**
**అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని ఎందుకు రద్దు చేయలేదు**
**మాజీ ఎమ్మెల్యే భూ కబ్జా ఎక్కడ చేశారో తెలిపాలి**



**యాచారం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** ఫార్మా బాధిత గ్రామాల్లో గత ప్రభుత్వం ఫార్మసిటీ కోసం సేకరించిన భూసేకరణలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్ పాశ్చ భాష విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తన భాషను మార్చుకోవాలని తన నోటిని అదుపులో ఉంచుకోవాలని చెప్పారు. 15 ఏళ్ల పాటు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగారని ఆయనను మల్రెడ్డి రంగారెడ్డి అరేయ్ తురేయ్ అని అసభ్య పదజాలంతో దూషించడం సమంజసం కాదన్నారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసభ్య పదజాలం ఉపయోగించలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీసే హక్కు ప్రతిపక్షానికి ఉంటుందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలన్నారు. ఎక్కడ రైతు దగ్గర డబ్బులు తీసుకున్నారో మేడిపల్లి గ్రామానికి శుక్రవారం 10 గంటలకు వస్తా అని మంచిరెడ్డి కిషన్ రెడ్డి సవాల్ విసిరారని అన్నమాట ప్రకారం మేడిపల్లికి రానున్నట్లు చెప్పారు. ఫార్మా సిటీకి గతంలో 14 వేల ఎకరాలు సేకరించిన మాట వాస్తవమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎక్కడ భూమి కబ్జా చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి, ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తెలిపారని రైతులకు భూమి ఎందుకు తిరిగి ఇవ్వలేదన్నారు. రైతులకు యూరియా, రైతుబంధు లేకపోగా, తులం బంగారం ఇస్తామని ఏదీ లేదని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని పనులకు కుమార్ రాజాకు కాంట్రాక్టు పనులు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు గ్రామాల పార్టీ నాయకులు అందరూ మేడిపల్లికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య గౌడ్, సత్యపాల్, కాజు మహమ్మద్, కల్లూరి శివ, మహమ్మద్ శమీమ్, బర్ల కృష్ణ, బొల్లంపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

# బిక్షపతికి 'దళిత రత్న'

**- సన్మానించిన విద్యార్థి సంఘాల నాయకులు**



**చేవెళ్ల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** సమాజ మార్పు కోసం నాలుగు దశాబ్దాలుగా నిరంతరం కృషి చేస్తున్న సామాజిక ఉద్యమకారుడు ఇటిక్యాల బిక్షపతికి ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు లభించింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ బైరి వెంకటేష్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్‌లో విద్యార్థి సంఘాల నాయకులు, అంతారం గ్రామ యువ నాయకుడు మాదిగ నాగేష్ ఆధ్వర్యంలో బిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ నాగేష్ మాట్లాడుతూ.. బిక్షపతి గత 40 ఏళ్లుగా అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, రమాబాయి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, సాహు మహారాజ్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులు ఖానాపురం రాజేష్, అరుణ్ మాట్లాడుతూ.. సమాజ శాస్త్రంలో ప్రావీణ్యం కలిగిన బిక్షపతి ఎంపీఎఫ్ ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొజ్జంకి జైపాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలి**

**ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి**



**ఇబ్రహీంపట్నం 16 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** నిరుపేదలకు ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మండల పరిషత్ కార్యాలయ సమావేశానికి కే గురునాథరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, జిల్లా ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డితో కలిసి డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. సిడిపిఓ వినీత దేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ ను ఏఎంసీ చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ గురునాథరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి పొలాల ప్రణాళిక లో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమం పట్ల సంక్షేమ పథకాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని పథకంతో ముందుకెళ్తుందని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి రెండున్నర ఏళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించాడు. గ్రామాలలో అధికారులు పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు గుర్తించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కార మార్గం జరుగుతుందని అన్నారు. వేసవికాలంలో తాగునీటితో పాటు సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మండలంలోని పోచారం గ్రామం సమీపంలోని పలు గ్రామాలలో వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనదని అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఎమ్మార్వో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వస్థలం కేటాయించినట్లయితే త్వరలో సబ్ స్టేషన్ పనులను ప్రారంభించడం జరుగుతుందని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు. ఎంపీడీవో ప్రమీల మాట్లాడుతూ.... మండలంలోని పలు గ్రామాలలో ప్రజల మౌలికపై సమస్యలు పరిష్కరించడానికి, గ్రామపంచాయతీ కార్యదర్శులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తక్షణమే ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో ప్రధానమైన సమస్యలు పెండింగ్లో ఉంటే స్థానిక పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు ఆమె సూచించారు. మండల తాసిల్దార్ సునీత మాట్లాడుతూ... మండలంలో అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె అన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేటట్లు కృషి చేస్తామని అన్నారు. ఇట్టి సమావేశానికి వచ్చిన ప్రజలు సందేహాలను తెలుపగా, ఎమ్మార్వో స్పందిస్తూ కప్పాడు గ్రామంలో ప్రభుత్వ భూమి వివాదంపై జిల్లా కలెక్టర్కు నివేదిక అందించడం జరుగుతుందని, త్వరలో సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రధానంగా ఇబ్రహీంపట్నం సీఐ మాట్లాడుతూ... గ్రామాలలో శాంతిభద్రతలు పరిరక్షించడానికి ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే గ్రామాలలో దొంగతనాలు నిర్మూలించడానికి స్వచ్ఛందంగా ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. స్టేషన్లో సరైన ఫోర్స్ లేకున్నా శాంతి భద్రతలను కాపాడడం జరుగుతుందని సీఐ అన్నారు. శాంతి భద్రతల విషయంలో గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించాలని, అప్పుడే పోలీసులకు ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అనుబంధం ఏర్పడుతుందని ఆయన ప్రజలకు సూచించారు. ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ రూల్స్ ను పాటించి సంతోషంగా గమ్యం చేరాలని ప్రజలకు సూచించాడు. పిల్లలకు తల్లిదండ్రులు మోటార్ సైకిల్ ఇచ్చే ముందు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మహిళలు చెబితే కుటుంబ సభ్యులు వింటారని, మోటార్ సైకిల్ పై బయటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి విద్యాదారి మాట్లాడుతూ... గ్రామాలలో ఆధునిక పరికరాలతో పాటు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడి పంటలు పొందాలని రైతులకు సూచించారు. సిడిపిఓ వినితాదేవి మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు తూచా తప్పకుండా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని బాలింతలకు సూచించారు. ఈ యొక్క సమావేశంలో వినితాదేవి ఆధ్వర్యంలో స్టాలు ఏర్పాటు చేసి గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను ప్రదర్శించడం జరిగింది. పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని మరోసారి కోరారు. ఉపాధి హామీ ఏపిఎం తిరుపతా చారి మాట్లాడుతూ.... వేసవికాలంలో వ్యవసాయ కూలీలకు మౌలిక సదుపాయాలు తాగునీరు టెంట్ సౌకర్యం పరికరాలతో పాటు హెల్త్ కిట్స్ ఓఆర్ఎస్ పాకెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. దండుమైలారం పిఎస్సి డాక్టర్ దివ్య మాట్లాడుతూ... 99 ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో హెల్త్ క్యాంపు నిర్వహించి, పలు వ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఆశ వర్కర్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని డాక్టర్ దివ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మండల సూపర్డెంట్ జంగయ్య, విద్యుత్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీఓ, పలు గ్రామాల కార్యదర్శులు, ఇతర మండల అధికారులు పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు ఘన సన్మానం

**పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...బాలానగర్ సిఐ నర్సింహా రాజు**



**బాలానగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసులు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జి. లక్ష్మి నిత్యానంద్ గౌడ్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), బి. ఎస్. సాత్విక్ (నారాయణ జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), ఒమేరా మెహ్రీన్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), పూజిత (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హబ్సిగూడ), షైక్ సానియా సభహ్ (ఫిజిక్స్ వాలా జూనియర్ కాలేజ్), ఎమ్. అక్షర (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, మియాపూర్) లను శాలువాలతో సత్కరించి, మొమెంటో అందజేసి, వారి భవిష్యత్ అవసరాల కోసం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**పోటీ ప్రపంచంలో నెగ్గాలి: ఎస్ఐ సరిత రెడ్డి**

అనంతరం ఎస్ఐ సరిత రెడ్డి ప్రసంగిస్తూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు, ఆకర్షణలకు లోనుకాకుండా కేవలం భవిష్యత్తుపైనే దృష్టి సారించాలని కోరారు. "పూర్వం చదువుకోవడానికి సరైన వసతులు ఉండేవి కావు. కానీ నేడు పరిస్థితులు మారాయి. తమకు తిండి లేకపోయినా పర్వాలేదు కానీ, పిల్లలకు నాణ్యమైన చదువు అందాలని తల్లిదండ్రులు తపన పడుతున్నారు. వారి కష్టాన్ని వృథా చేయకుండా ప్రభుత్వ, కార్పొరేట్ రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలి" అని సరిత రెడ్డి హితవు పలికారు. పోలీస్ శాఖ తరపున జరిగిన ఈ అభినందన కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరిత రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య పలువురు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ పాదయాత్రలో బీజేపీ నాయకుల భాగస్వామ్యం

**. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలి: బానుక నర్మద**

**నారీ శక్తి వందన్ పాదయాత్రలో పాల్గొన్న భానుక నర్మద మల్లికార్జున్**



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు గురువారం నారీ శక్తి వందన్ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళల రాజకీయ సాధికారతకు మైలురాయిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంటులో జరగబోయే చర్చలు అత్యంత కీలకమని అన్నారు. ఇది కేవలం ఒక బిల్లు మాత్రమే కాకుండా దశాబ్దాలుగా మహిళలు ఎదురుచూస్తున్న హక్కు, గౌరవం, సమానత్వానికి సంబంధించిన పోరాటమని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ లాభనష్టాలను పక్కన పెట్టి మహిళల అభివృద్ధి పట్ల నిజమైన నిబద్ధత ఉంటే ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికీ ఈ బిల్లును ఆలస్యం చేయడం మహిళల ఆశయాలను నిర్లక్ష్యం చేయడమే అవుతుందని అన్నారు. మాటల్లో మహిళా సాధికారత చెప్పే నాయకులు ఇప్పుడు చేతల్లో కూడా చూపించాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలని, ఇది దేశంలోని కోట్లాది మహిళల గళమని చెప్పారు. ఒక మహిళగా, కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలిగా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని గర్వంగా స్వాగతిస్తున్నానని, మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించే దిశగా ఇది తిరుగులేని అడుగు కావాలని నర్మద అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దక్షారం అనిత, రాష్ట్రప్రధాన కార్యదర్శి జయశ్రీ, రాష్ట్రమహిళా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాజీ చైర్మన్ బండా కార్తిక రెడ్డి, బండారు విజయ లక్ష్మీ, మహంకాళి జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగొని భరత్ గౌడ్, మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి. ఎన్. శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, మాజీ కార్పొరేటర్లు, స్థానిక కంటోన్మెంట్ బీజేపీ మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కవియిత్రి మొల్ల విగ్రహ ఆవిష్కరణ

**- ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ చౌరస్తాలో మనసురాబాద్ డివిజన్ పరిధిలో కవిత్రి మొల్ల విగ్రహా ఆవిష్కరణ ఈ యొక్క కార్యక్రమ నిర్వహణ, బొడ్డు పెల్లి చంద్రశేఖర్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆధ్వర్యంలో కొనసాగింది ముఖ్య అతిథులుగా: నాంపల్లి కృష్ణ నిమ్మలూరి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కుమ్మరి సంఘం,. తిగుళ్ల యాదగిరి, పాకాల నరసింహ ముఖ్యులుగా హాజరైనారు, మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.వి గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. బొడ్డు పెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ, మొల్ల 16వ శతాబ్దానికి చెందిన కవయిత్రి తెలుగు సాహిత్యంలోని అత్యంత, ప్రసిద్ధ కవులలో ఒకరు, కుమ్మరి వృత్తికి చెందిన కుటుంబంలో జన్మించిన ఆమె అత్యంత సరళమైన రమణీయమైన సరళిలో రామాయణాన్ని (మొల్ల రామాయణం) తెలుగులో రచించారు, శ్రీకృష్ణదేవరాయల కాలానికి చెందిన ఈమె, శివ భక్తురాలు తొలి తెలుగు కవయిత్రులలో ఒకరిగా తెలుగు జాతి గర్వించదగిన వ్యక్తి కడప జిల్లా గోపవరం ఆంధ్రప్రదేశ్ జన్మస్థలం. అంతటి గొప్ప కవయిత్రి విగ్రహాన్ని ఎల్బీనగర్ లో ఏర్పాటు చేయడం చాలా గర్వించదగిన విషయం అని వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వమే అధికారికంగా ఈమె కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు తెలంగాణలో కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు,నాంపల్లి కృష్ణా బొడ్డుపల్లి చంద్ర శేఖర్నిమ్మలూరి శ్రీనివాస్కమ్మంపాటి రమేశ్తీగుళ్ళ యాదగిరిమల్లారపు శ్రీనివాస్ రావుకొర్లపల్లి స్వామితీగుళ్ళ ఉపేందర్తీగుళ్ళ చంద్రశేఖర్కాకులారం హనుమమంత్ ప్రజాపతిసిలివేరు శంకర్ ప్రజాపతిమల్లారపు శ్రీనివాస్ అర్జున్ నాంల్లి మల్లేశ్,నాంపల్లి బాలరాజుహనుమంత్ రావుపులైల శంకర్చెట్టిపల్లి వెంకటేశ్టెల్లూరి రాజుఅలువాల సూర్యనారయణనాంపల్లి రామేశ్వర్కొల్లూరి అర్జున్ మధునాగుల మహేందర్సందుగారి శ్రీనివాస్మాడ్గుల అరుణ్బొడ్డుపల్లి వినిత్ పాకాల నర్సింహవరకాల బాలరాజుఎలిమినేటి నారాయణ,వల్లూరి శ్రీనివాస్ మల్కాజిగిరి నాగరాజుమిరిదొడ్డి అంజనేయులుసిలివేరు నర్సింహనిమ్మనగోటి శ్రీనివాస్పాలబిందెల మహేశ్గుమ్మడెల్లి కృష్ణగుమ్మడెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నేత శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**



**చేవెళ్ల, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం నాంచేరి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గోటూరి శంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం శంకర్ గౌడ్‌ను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంచేరి గ్రామ సర్పంచ్ అశోక్, ఆలూరు సర్పంచ్ భాగ్యశేఖర్ గౌడ్, ఉపసర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, భాజపా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ వెంకట్ రెడ్డి, కృష్ణ గౌడ్, సి. భీం రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, ధనుష్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, రుషికేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేయడంతో మండలం మరింత అభివృద్ధి

**మండల ప్రత్యేక అధికారి మాధవరావు**

**ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం**



**యాచారం, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి మాధవరావు ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన చెప్పారు. సమావేశంలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అర్హులైన వారందరికీ చేకూర్చేలా పథకాలను సమర్థవంతంగా అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధుల అధికారుల సమిష్టి సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాలు మరింతగా అభివృద్ధి పథంలో పురోగమిస్తాయన్నారు. బ్యాంకు లింకేజీ కింద 2025-26 ఏడాదికి గాను 781 మహిళా సంఘాలకు 58 కోట్ల 2 లక్షల77 వేల రూపాయల చెక్కులను మండలం ఓబి లకు వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల లీడర్లకు అందజేశారు. సమావేశంలో డ్వాక్రా మహిళలు రూపొందించిన వివిధ రకాల వస్తువుల ప్రదర్శన కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, తహసిల్దార్ అయ్యప్ప, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఏవో రవినాథ్, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, పశు వైద్యులు రేఖ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసి, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ మాజీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ సదా కేశవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా


**సదా కేశవరెడ్డి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు చింతల మాణిక్య రెడ్డి**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 16.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ మాజీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ సదా కేశవరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నూతన రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు చింతల మాణిక్య రెడ్డి సదా కేశవరెడ్డి నివాసానికి వెళ్లి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య, అశోక్, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నారీ శక్తి వందన్ అభియాన్ -- మహిళల సాధికారతకు చారిత్రాత్మక అడుగు

**- లోక్‌సభ, అసెంబ్లీల్లో 33% రిజర్వేషన్‌తో మహిళల రాజకీయ ప్రాధాన్యం పెంపు**



**అల్వాల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**మన భారతదేశంలో మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, దేశానికి కూడా వెన్నెముకగా నిలుస్తున్నారు. ఒక మహిళ బలపడితే ఆ కుటుంబం బలపడుతుంది, సమాజం ముందుకు సాగుతుంది, దేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో మహిళల గౌరవం, హక్కులు, మరియు రాజకీయ సాధికారతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం నారీ శక్తి వందన్ అభియాన్. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం ద్వారా లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు రిజర్వ్ చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. మన దేశంలో మహిళలు జనాభాలో సగం ఉన్నప్పటికీ, రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం ఇప్పటికీ తక్కువగానే ఉంది. ఈ అసమానతను తొలగించి మహిళలకు సముచిత స్థానం కల్పించడమే ఈ చట్టం ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. నారీ శక్తి వందన్ చట్టం ద్వారా మహిళలకు రాజకీయాల్లో కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని, దేశ రాజకీయ వ్యవస్థలో మహిళల పాత్ర మరింత బలపడుతుందని పేర్కొన్నారు. మహిళల నాయకత్వం గణనీయంగా పెరుగుతుంది, సమాజంలో లింగ సమానత్వం స్థిరపడుతుంది, యువతిలో రాజకీయాలపై ఆసక్తి పెరుగుతుంది, దేశ అభివృద్ధికి కొత్త దిశ, కొత ఆలోచనలు వస్తాయి. "మహిళల గౌరవం అంటే దేశ గౌరవం" అనే భావనను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఈ రోజు తీసుకునే నిర్ణయాలు రేపటి తరాలకు మార్గదర్శకంగా మారుతాయి. మహిళల సాధికారత కోసం తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా దేశ భవిష్యత్తును మార్చగల గొప్ప సంస్కరణగా చెప్పుకోవాలి

## ఎస్ఐ,కానిస్టేబుల్ కోసం ఐక్యత ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ

**- ఇ నెల 19న తలకొండపల్లిలో ఉచిత శిక్షణ కేంద్రం ఎర్పాటు.**
**- ఉచిత శిక్షణను యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి.**
**- ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి.**



**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఐ,కానిస్టేబుల్ కోసం ఉచిత శిక్షణ తరగతులు ఈ నెల 19న ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తలకొండపల్లి మండలంలోని యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇది గొప్ప అవకాశమని వారు తెలిపారు. ఈ నెల 19న తలకొండపల్లి మండల కేంద్రంలోని రెడ్డి కాంప్లెక్స్ లో యువతీ,యువకులకు ఎస్ఐ ల,కానిస్టేబుల్ శిక్షణ తరగతులు ఐక్యత ట్రస్ట్ అద్వైత ప్రారంభిస్తున్నట్లు ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో రాష్ట్రస్థాయిలో నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ శిక్షణ తరగతులు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో డైలీ పరీక్షలు,వీక్లీ గ్రాండ్ టెస్ట్ లు,నాన్ మ్యాస్ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ ప్రతిరోజు 9 గంటల సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు వి లం వ్ు ని చ్చా రు. ముందుగా ఈ ఫ్ర్్ జూ ం : / / ట శీ తీ ఎం. ఫ్ర శ్రీ వ/శ చీ ఖ దీ ఖ 7గా 2 ని ఎ అణణనను6 వెబ్ సైట్లలో రిజిస్ట్రేషన్ చే న ు కో వా ల ని తె లి పా ర ు . ఎ న్ ఐ ,కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ప్రత్యేక సమాచారం కోసం న ం : 7 7 8 0 4 34424,63034 27560 నెంబర్లను సంప్రదించి యువతీ,యువకులు ఐక్యత ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు..

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారిలో ఎలాంటి అపోహాలు పడవద్దు

**- గతంలో కంటే మెరుగైన జీవోను కాంగ్రెస్ తెచ్చింది**

**252 జీవోలో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం**


**-----తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**




**శామీర్ పేట్, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తామని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులెవ్వరికి అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో నిర్వహించాల్సిన మహా సభలను మే 15లోగా నిర్వహించాలని మరికొన్ని జిల్లాల సభలను జూన్ 15 లోపు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు మూడు మాసాల కాలంలో ప్రమాదాలు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేశన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఐజేయు ప్లీనరీలో చేసిన తీర్మానం మేరకు హైదరాబాద్ లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సును ఏర్పాటు చేయాలని, జాతీయ న్యూస్ పేపర్స్ కన్ఫడరేషన్ జాతీయ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని తీర్మానించారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణ చేసేందుకు గాను, సీనియర్ పాత్రికేయులతో త్రిసభ్య కమిటీని నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశ నిర్వహణకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆతిథ్యాన్ని ఇచ్చింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు,రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ అఫిడవిట్లు విక్రయం బట్టబయలు

**అల్వాల్, ఏప్రిల్ 16: (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మీసేవ పక్కన శ్రీదేవి జిరాక్స్ అండ్ నోటరీ షాపులో అనుమతి లేకుండా ముందే నోటరీ సీల్, సంతకాలతో సిద్ధం చేసిన అఫిడవిట్లు మరియు ధృవపత్రాల విక్రయం చేస్తున్న గుంపును అల్వాల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో షాప్ యజమాని సహా ముగ్గురిపై కేసు నమోదు చేయడానికి చర్యలు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 16న ఉదయం 11:00 గంటలకు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కే. చంద్రశేఖర్ గారికి ఫిర్యాదు అందింది. అందులో ఏప్రిల్ 15న సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో విధుల్లో ఉన్నప్పుడు, అల్వాల్‌లోని తెలుగు తల్లి విగ్రహం సమీపంలో మీ సేవా కేంద్రం పక్కన ఉన్న శ్రీదేవి జీరోక్స్ �Q నోటరీ షాప్‌లో నకిలీ అఫిడవిట్లు సిద్ధం చేసి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందని పేర్కొన్నారు. ఈ సమాచారం మేరకు పై అధికారులకు తెలియజేసి, జనరల్ డైరీలో నమోదు చేసి, మధ్యవర్తులు శన్ముగం ప్రేమ్ కుమార్, షేక్ అఫ్సర్ బాబులను సమక్షంలో తీసుకుని, కానిస్టేబుల్ రవీందర్‌తో కలిసి ఆ షాప్‌పై దాడి చేశారు. అక్కడ ఉన్న ఉద్యోగి ముంద్రాతి నాగేశ్ (25), నివాసం కుత్బుల్లాపూర్ ప్రాంతం, విచారణలో షాప్ యజమాని దుండిగల్ రాజేశ్వర్ మరియు అతని కుమారుడు అఖిల్ కుమార్ సూచనల మేరకు ముందుగానే నోటరీ సంతకాలతో అఫిడవిట్లు తయారు చేసి, ప్రజల నుంచి డబ్బులు తీసుకుని విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. శోధనలో భాగంగా పోలీసులు ముందే నోటరీ సీల్, సంతకాలతో సిద్ధంగా ఉన్న ఖాళీ అఫిడవిట్లు, కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు, ఓబీసీ (ూఅఅవఇబతీవ-దీ), ఈడబ్ల్యూఎస్, నాన్ క్రీమీ లేయర్ అఫిడవిట్లు, గ్రీన్ పేపర్లు, వివిధ వ్యక్తుల పేర్లతో నింపిన అఫిడవిట్లు, ఖాతా రికార్డులు వంటి పత్రాలను స్వాధీనం




చేసుకున్నారు.

ఈ విధంగా ముందుగానే అటెస?

# మారనున్న రంగారెడ్డి జిల్లా రాజకీయ సమీకరణాలు

## - ఆమనగల్ కొత్త అసెంబ్లీ అయ్యేనా?



**తలకొండపల్లి/ఆమనగల్ ఏప్రిల్16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోనున్నాయనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. కేంద్ర స్థాయిలో చేపట్టబోయే డీలిమిటేషన్ ప్రక్రియతో జిల్లాలోని ప్రస్తుత నియోజకవర్గాల రూపురేఖలు తారుమారు కావడం ఖాయం అన్న అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం అటు నాగర్‌కర్నూల్,ఇటు రంగారెడ్డి జిల్లాలోనే కొనసాగుతుంది. అయితే కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి,ఆమనగల్,మాడ్గుల్,కడ్తాల్ మండలాల రంగారెడ్డి జిల్లాలో ఉండడంతో ఆశావాదులు,ప్రజలు ఆమనగల్ పట్టణం అసెంబ్లీగా మారుతుందనే సాంకేతాలు అటు ప్రభుత్వం,ఇటు ప్రజల నుండి బలమైన సాంకేతాలతో ఆశావాదం రేకెత్తుతుంది. ఆమనగల్ ప్రత్యేక శాసనసభ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని సమాచారం. ఇది జరిగితే ప్రస్తుతం ఉన్న నాయకుల బలాబలాలు పూర్తిగా మారిపోవడం ఖాయమనే సాంకేతాలు వినిపించడం జరుగుతుంది. జనాభా ప్రాతిపదికన జిల్లాలో మరిన్ని కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.




గచ్చిబౌలి, నార్సింగి, శంషాబాద్, మణికొండ, మియాపూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు ప్రత్యేక నియోజకవర్గాలుగా మారే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఇది నగర పరిసర ప్రాంతాల్లో రాజకీయ పోటీని మరింత ఉత్కంఠభరితంగా మార్చనుంది.

**కల్వకుర్తి రాజకీయాలకు షాక్ రానుందా?**

ఇప్పటివరకు స్థిరంగా ఉన్న కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయాలు కూడా ఈ మార్పులతో కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓటర్ల సమీకరణాలు మారిపోవడం, కొత్త నాయకులకు అవకాశాలు రావడం, పాత నేతలు తమ స్థావరాలను కోల్పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

**ఎవరికి లాభం? ఎవరికి నష్టం?**

డీలిమిటేషన్ తర్వాత కొత్త నాయకులు రంగంలోకి రావడం ఖాయం. అయితే ప్రస్తుత శక్తివంతమైన నేతలకు ఇది పెద్ద సవాలుగా మారే అవకాశముంది. ఆమనగల్ నియోజకవర్గం ఎవరికి వరమవుతుందో, ఎవరికి శాపమవుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా... డీలిమిటేషన్ కేవలం సరిహద్దుల మార్పు కాదు... రంగారెడ్డి రాజకీయ భవిష్యత్తును తిరగరాయబోయే శక్తిగా మారుతోంది.

# కిషన్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు.!

## యాదగిరి కిడ్నాప్ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు?

## ఎనిమిది బుధవారాలు పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలి?

## ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి వెల్లడి...

**ఇబ్రహీంపట్నం 16 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఆయన తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిలు గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సిఐ సమక్షంలో లొంగిపోయారు.? ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఫిబ్రవరి నెలలో జరిగిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో 19 వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని కిడ్నాప్ చేశారని గతంలో ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపాడు. మాజీ ఎమ్మెల్యే, ఆయన తనయుడిపై హైకోర్టులో కేసు నమోదులో భాగంగానే ఈ నెల 4వ తేదిన కిషన్ రెడ్డిని, ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డిలను, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని వ్యక్తిగత నోటీసులు జారీ చేయడం జరిగింది. రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో, మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆయన తనయుడు ప్రశాంత్ రెడ్డి, గురువారం లొంగిపోయినట్లు సిఐ వెల్లడించారు. పోలీస్ స్టేషన్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, ఆయన తనయుడితో సంతకాలు సేకరించి, హైకోర్టు ఆదేశాల మేరకు, వ్యక్తిగత జరిమానాతో పాటు, ఇద్దరు వ్యక్తుల జమానత్తు, షరతులతో కూడిన



బెయిల్ ఇవ్వడం జరిగిందని సిఐ తెలిపారు. షరతులు... ప్రతి బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు లోపు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో హాజరై సంతకాలు చేయాల్సిందిగా, ఇలా ఎనిమిది బుధవారాలు హాజరు రావాల్సి ఉంటుందని తెలిపారు. తదుపరి కోర్టు ఆదేశాలను అనుసరించాల్సి ఉంటుంది అని ఆయన సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

## - ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత

## - ఉన్నత విద్యపై అవగాహన కార్యక్రమం



**చేవెళ్ల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత విద్యార్థులకు సూచించారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో విద్యార్థుల్లో ఉన్నత విద్యపై చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన అడ్మిషన్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని జి. మహేందర్ గౌడ్, జె. మహేందర్ గౌడ్ సమర్థంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాంఫ్లెట్లు పంపిణీ చేయడంతో పాటు తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచన లత మాట్లాడుతూ.. బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆధునిక ప్రయోగశాలలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాల--సమాజ బంధం మరింత బలపడటంతో పాటు విద్యార్థుల్లో ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహేందర్ గౌడ్‌లను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

# రోడ్డుకు ఇరువైపులా ముళ్ళపోదల్లను తొలగించండి

## - ఏడి నాగరత్నంకు వినతిపత్రం అందజేసిన స్థానిక నేతలు




**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళపోదల్లను తొలగించాలని కోరుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా ఏడీ నాగరత్నంకు తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,పడకల్ మాజీ ఎంపీటీసి జోగు రమేష్‌లు గురువారం వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## ---అల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు



**శామీర్ పేట్, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి)** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చని అల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా గురువారం దొంగల మైసమ్మ వద్ద రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల, ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకుని వాటిని ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అల్వాల్ ట్రాఫిక్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, ఎస్సై నవీన్ రెడ్డి, ఏఎస్సై సుందర్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో స్కూలుకు వాటర్ ఫిల్టర్ పంపిణీ



**బషీరాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ బాయ్స్ స్కూలుకు 1986-87, 10వ తరగతి చెందిన పూర్వ విద్యార్థులు ,రోటరీ క్లబ్ వారు సహకారంతో వాటర్ ఫిల్టర్ ను గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ వెస్ట్ సికింద్రాబాద్ మాజీ అధ్యక్షులు కమల్జైన్, అసిస్టెంట్ గవర్నర్ దివాకర్ రెడ్డి, జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ రవికుమార్, నాగరాజ్, 1986 87 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి ఫిల్టర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రవి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో టాకి తాండకు చెందిన రవిరాథోడ్ మరణించిన విషయం తెలుసుకుని సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ శంకర్ రాథోడ్ ద్వారా 5000 రూపాయలు అంత్యక్రియలకు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఆర్థిక సాయం అందుకున్న కుటుంబ సభ్యులు సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులు కళ్యాణ్ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



**మోమిన్ పేట్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఫిగర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు గురువారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు . 88 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు అలాగే బీసీ ఏ ఈ బీసీ లకు 47 చెక్కులు , ఎస్టి లకు 8 చెక్కులు , ఎస్సీలకు 24 చెక్కులు , షాదీ ముబారక్ 9 చెక్కులు మొత్తం రూ,,8810208 /- ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు . ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ మల్లయ్య తాసిల్దార్ రవీందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కోస్గి సురేందర్, మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు

**-130,111 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలు**

**-మీ కళ్ళముందే జరుగుతున్నాయి నిలిపివేయండి**

**-కోట్ల విలువ చేసే భూములను ఆక్రమించుకుంటున్నారు**

**-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ ఎస్ కౌన్సిలర్లు**



**తాండూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయి పట్టించుకోండంటూ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తాండూరు మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం సమర్పించారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమి రక్షించాల్సిన అధికారుల కార్యాలయం ముందే ఉన్నప్పటికీ అక్రమానికి అడ్డు అదుపు లేకుండా పోయిందని మున్సిపల్ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందుభాగంలో ఉన్న సర్వే నంబర్ 130లో సుమారు 36 గుంటల (4356 చదరపు గజాల) ప్రభుత్వ భూమిలో దర్గాగా అమేర్ అబ్దుల్లా అనే వ్యక్తి అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం పనులు చేపడుతున్నాడని గుర్తు చేశారు. 36 గుంటల ప్రభుత్వ భూమిలోని సుమారు 16 గుంటల భూమిని ఆక్రమించుకుంటున్నాడని చెప్పారు. ఇట్టి భూమి మార్కెట్ వ్యాల్యూ ప్రకారం ఒక చదరపు గజానికి దాదాపు రూ 80 వేలు ఉంటుందని అన్నారు. ఈ భూమి తాండూరు ప్రధాన రోడ్ లో ఉందని గుర్తు చేశారు. ఈ భూమిలో ఎలాంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాడని మున్సిపల్ కమిషనర్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ నిర్మాణం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుటనే ఉందని అర్ధ రాత్రి 12 గంటల సమయంలో గోప్యంగా పనులు నిర్వహించడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. నిత్యం అధికారులు మున్సిపల్ కార్యాలయానికి విధి నిర్వహణలో భాగంగా రాకపోకలు సాగిస్తున్న ఆ నిర్మాణం పనులు కనిపించవా అంటూ ప్రశ్నించారు. అదేవిదంగా గతంలో కూడ సర్వే నంబర్ 111 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన అధికారులు ఎందుకు స్పందించలేదు కూడా తెలియడం లేదన్నారు. దానినే ఆపలేరు మేము ఆక్రమించుకుంటే ఏమవుతుందిలే అన్నట్లు మరికొందరు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం అనంతరం 12 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇట్టి నిర్మాణం పనులను నిలిపివేయకపోతే మరోసారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ళ దీప నర్సింలు, కౌన్సిలర్స్ నాగలక్ష్మి,రూప పటేల్, ఈర్షద్,జావీద్, సురేష్, నాయక్,యోగానంద్,పార్టీ నాయకులు రుద్రూ పటేల్,సంతోష్ గౌడ్, అజాజ్,అనంత్ రెడ్డి,
సంతోష్, తదితరులు ఉన్నారు.

# నిత్యం పౌష్టికహారంతో టీబి నియంత్రణ సాధ్యం

**-సిసిఐ సిమెంట్ కంపెనీ సహకారంతో రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ**

**-సమయానికి ఆహారం తీసుకుంటేనే రోగాలు నయం అవుతాయి**

**-తాండూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్**



**తాండూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :-** నిత్యం పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబీ వ్యాధిని తక్కువ సమయంలోనే పూర్తిగా నియంత్రించడం సాధ్యమవుతుందని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ రవీంద్ర యాదవ్, సీసీఐ సిమెంట్ కర్మాగారం జనరల్ మేనేజర్ ఆర్ కె సరోజ్ సూచించారు . గురువారం రోజు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ సమీపంలోని సీసీఐ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో టీబీ వ్యాధి , బాధితులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి , బారిన పడిన వ్యక్తులు (రోగులు ) ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సరైన సమయంలో వైద్యులను సంప్రదించడంతోనే వ్యాధులను గుర్తించి తగిన విదంగా వైద్యుల సూచనలతో చికిత్సలు తీసుకుంటే తక్కువ సమయంలో నే రోగాలు నయం చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా బాధితులు పోషక విలువలు ఉన్న పౌష్ఠికాహారం తీసుకుంటే రోగనిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. తద్వారా వ్యాధులను కూడ నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు సమీవుల్లా, సిసిఎస్ సిమెంట్ కంపెనీ జనరల్ మేనేజర్ ఆర్ కె సరోజ్ , హెచ్ ఆర్ జయ ప్రకాష్ పాల్, దీపక్ కుమార్, ఆదిల్, సీసీఐ కంపెనీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అధికార దాహం కోసం మరో కుట్ర

**-2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు మేము వ్యతిరేకం**

**-మహిళా బిల్లును స్వాగతిస్తాం**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :-** దేశంలో అధికారం చేపట్టడం కోసం బిజెపి మరో కుట్రకు తెరలేపిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియా ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికార దాహం కోసం దొంగ దారిన మళ్ళీ అధికారంలోకి రావడానికే డీలిమిటేషన్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. 2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకం అని చెప్పారు. దేశవ్యాప్తంగా 32 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా మహిళ బిల్లును ప్రవేశపెట్టిన మేము వంద శాతం మద్దతు ఇస్తామని గుర్తు చేశారు. కానీ అది అశాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న డీలిమిటేషన్ ని వ్యతిరేకిస్తామన్నారు. డీలిమిటేషన్‌లో దేశంలోని దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రంగా అన్యాయం జరిగితే పోరాటం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్రానికి రూ. 5 ఇస్తే, తిరిగి తెలంగాణ రాష్ట్రానికి కేవలం రూ. 2 మాత్రమే ఇస్తుందన్నారు. ప్రస్తుతం వేసవితో పాటు అన్ని సమయాలలో కూడా తాండూర్ మున్సిపాలిటీకి తాగునీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కోసం కాగ్నా నది నుండి నీటి సరఫరా కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలోని 36వార్డుల్లో బోర్లు వేసి త్రాగునీరు అందించడానికి తాండూరు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. ముఖ్యంగా కౌన్సిల్ లో అన్ని అంశాలపై చర్చించామని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (యూజీడీ ) నీటి సరఫరాపై అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. తాండూరు సమస్యలపై త్వరగా స్పందించి, నిధులు మంజూరు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినందుకు తాండూరు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నానని ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ తదితరులు ఉన్నారు.

# శాశ్వత మంచినీటి సమస్యకు కార్యాచరణ

**--కాగ్న నది నీటి తరలింపుకు ప్రత్యేక చర్యలు**

**-మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ పనులకు ఆమోదం**

**--ఎమ్మెల్యే మార్గదర్శకంలో మాస్టర్ ప్లాన్**

**-సమన్వయంతోనే అభివృద్ధికి ఆమోదం**

**--తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి: -** తాండూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండడం కోసం శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళిక చేయడం జరిగిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం నాడు తాండూరు మున్సిపల్ కార్యాయలంలో చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై సభ ఆమోదించినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. తాండూరు పట్టణంలో పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. గతంలో వలెనే తాండూరు కాగ్నా నది నుంచి మంచినీటి సరఫరా చేయడం కోసం కొత్త పైపులైన్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ సూచికమన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్య శాఖ, మిషన్ భగీరత అధికారులు, ఇరిగేషన్, పలు విభాలకు చెందిన అధికారులు తాండూర్ పట్టణాన్ని సందర్శించడం జరిగిందన్నారు. నూతన పైపులైన్ పనులు కూడ త్వరలోనే ప్రారంభించి కాగ్నానది నుంచి నీటిని సరఫరా చేయిస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలోని 36 వార్డుల్లో ప్రస్తుతం తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం బోర్లు వేసి ,మినీ ట్యాంకుల నిర్మాణం చేపట్టేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని తెలిపారు. దీంతో పాటు పట్టణంలో మురుగునీటి వ్యవస్థను బాగుచేయడం కోసం అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు కూడా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయబోతున్నారని తెలిపారు. మరోవైపు తాండూరు పట్టణంలోని గ్రీన్ ఫీల్డ్, పారిశ్రామిక వ్యవస్థ ను ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసే విదంగా ఒక మాస్టర్ ప్లాన్ ను అమలు చేసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. తాండూరు పట్టణ శివారులో నిర్మాణా దశలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను కూడ అర్హులైన పేదలకు పంపిణీ చేయడం కోసం అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూదన్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

# వికారాబాద్‌లో వైద్య శాఖ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):** రాష్ట్రవైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ గురువారం వికారాబాద్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎం సి హెచ్) తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ డయాగ్నస్టిక్ హబ్‌లో నిర్వహణను పరిశీలించి, రోజువారీగా ఆసుపత్రుల నుంచి వచ్చే శాంపిల్స్ పరీక్షలను వేగవంతంగా పూర్తి చేసి ఫలితాలను వెంటనే సంబంధిత ఆసుపత్రుల ద్వారా రోగులకు అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించిన సందర్భంగా పూడూరు పీహెచ్‌సీ నుంచి శాంపిల్స్ సేకరణలో లోపాలు ఉన్నాయని గుర్తించి, కారణాలపై వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. టీబీ రోగుల గుర్తింపు తర్వాత వెంటనే చికిత్స ప్రారంభించి, వారి వివరాలను నిశ్చయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అసంక్రమిత వ్యాధులు, క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. శిశు మరణాలను తగ్గించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. తరువాత ఎం సి హెచ్ సెంటర్‌లోని మా ఎన్ బి ఎస్ యు, డెలివరీ రూమ్, పీడియాట్రిక్ వార్డు, స్కానింగ్ విభాగం, ల్యాబ్ సేవలను పరిశీలించి, గర్భిణీలు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కమిషనర్ తో పాటు టిబి సంయుక్త సంచాలకులు డాక్టర్ రాజేశం, టీ హబ్ రాష్ట్ర సమన్వయ అధికారి డాక్టర్ నందిత ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలిచిన పంచాయతీలలో రాజకీయ వివక్ష చూపడం సరైనది కాదు

**- మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్**

**దౌల్తాబాద్ ఏప్రిల్, 16(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని రైతు వేదికలో ప్రజాపాలన - ప్రగతి పణాళిక మండల స్థాయి సమావేశ కార్యక్రమం లో ప్రజా సమస్యల పై 99 రోజుల పణాళిక లో ప్రజా సమస్యలపై లేవనెత్తిన మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలోని 33 గ్రామపంచాయతీలకు ఎన్ఆర్ఈజిఎస్, లో వచ్చిన సిసి రోడ్లు. మండలంలోని కాంగ్రెస్ గెలిచిన 23 గ్రామ పంచాయతీలకు మాత్రమే ఎన్ఆర్ఈజీఎస్,మరియు ఇతర నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బిఆర్ఎస్ గెలిచిన 10 గ్రామ పంచాయతీలలో నిధులు మంజూరు చేయకుండా రాజకీయ కుట్ర చేయడం సరికాదనారు. పెద్ద పెద్ద మీటింగ్ లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయానికి సంబంధం లేకుండా కొడంగల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని అన్నారు. కానీ దౌల్తాబాద్ మండలం లో ఈ రాజకీయ వివక్ష చూపడం సరైన పద్ధతి కాదు అని మాజి జెడ్పిటిసి అన్నారు. ఈ అంశాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను. తక్షణమే బిఆర్ఎస్ పార్టీ గెలిచిన 10 గ్రామ పంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మరియు ఇతర నిధులు మంజూరు చేయాలని దౌల్తాబాద్ మండల ఎంపిడిఓ కోరారు.



# కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్న మహిళ ఇంట్లో దొంగతనం



**దౌల్తాబాద్ ఏప్రిల్, 16(ప్రజాజ్యోతి):** కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న మహిళ ఇంట్లోకి దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే దౌల్తాబాద్ ఎస్సై వేణు కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మూతుల అంజిలమ్మ భర్త భీమప్ప వయసు (45) వృత్తి కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నది. తేదీ 14.04.2026 రోజు రాత్రి 10 గంటలకు భోజనం చేసిన తర్వాత రోజు మాదిరిగానే ఆమె ఇంటి తలుపుకు గోళ్లెం లేనందున తలుపు కింద భాగంలో రాయి అడ్డుపెట్టి నిద్ర పోయింది. అయితే తేది 15. 04.2026 తెల్లవారుజామున 02.గంటల 30 నిమిషాలకు ఆమె ఇంటిలోన వస్తువులను సర్దుతున్న శబ్దం రావడంతో ఆమెకి మెలకువ వచ్చి లేచి చూడగా తన గ్రామానికి చెందిన వరప్రసాద్ అనే వ్యక్తి ఆమె ఇంట్లో దొంగతనం చేయడానికి రాగ. ఆమె వెంటనే భయంతో అరవడంతో కే.వరప్రసాద్ తన దగ్గర ఉన్న కత్తితో ఆమె గొంతు కోయగా ఆమెకు రక్త గాయం అయింది. ఆమె వెంటనే అతనిని పక్కకు నెట్టవేసి తప్పించుకొని ఇంటి బయటకు వెళ్లి పక్కనే ఉన్న తన తమ్ముడు అయిన చిన్న హనుమంతు (తండ్రి) బీమప్ప ఇంటి దగ్గరికి వెళ్లి తిరిగి తన తమ్ముడిని తీసుకొస్తున్న సమయంలో వారిని చూసిన కే.వరప్రసాద్ అక్కడ నుండి పారిపోయాడు. కావున ఆమె ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి దొంగతనం చేయడానికి ప్రయత్నించి, ఆమె గొంతు పై కసితో దాడి చేసి ఆమెను చంపడానికి ప్రయత్నించిన కె వరప్రసాద్ పై ఎస్సై వేణు కుమార్ కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపారు.

# ప్రజా - పాలన ప్రగతి ప్రణాలిక లో భాగంగా అభివృద్ధి పనులపై సమీక్షా



**పరిగి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి పనులపై ప్రజా - పాలన ప్రగతి ప్రణాలిక లో భాగంగా గురువారం సమీక్షించ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, డ్వాక్రా సభ్యులు, రైతులు అలాగే వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించి, ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలు అలాగే భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, మండల విద్యాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ, ఎంపీహెచ్ఓ, పిహెచ్‌సీ చిట్యాల్ సిబ్బంది, ఏఈఈ ఎంబీ గ్రిడ్, సీడీపీఓ, సివిల్ సప్లై అధికారులు, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఆర్‌డబీ ఏఈఈ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అదనపు పీఓ, ఏపీఎం, ఎలక్ట్రికల్స్ తోపాటు హౌసింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే పరిగి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

# అభివృద్ధి పనులపై ప్రజా - పాలన ప్రగతి ప్రణాళిక



**దౌల్తాబాద్ ఏప్రిల్, 16(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని రైతు వేదికలో ప్రజాపాలన - ప్రగతి పణాళిక మండల స్థాయి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, మరియు ఉపసర్పంచులు, డ్వాక్రా సభ్యులు, రైతులు అలాగే వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించి, ఇప్పటి వం-కు చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలు అలాగే భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ, పీఆర్ఏఈ,వాటర్ గ్రిడ్, విద్యుత్,ఏపిఓ,ఐసీడీఎస్, పలు గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్ లు మహిళా సమాఖ్య లీడర్ లు యువజన సంఘాలు మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం - కల్వర్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి



**పరిగి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. నిబంధనలను పట్టించుకోకుండా భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో అమాయక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన రాపోలు గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... రాపోలు గ్రామానికి చెందిన మొల్ల చాంద్ పాషా (60) రాత్రి సమయంలో తన గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా, పరిగి--షాద్‌నగర్ రహదారి నిర్మాణ పనులలో భాగంగా కల్వర్ట్ కోసం తవ్విన భారీ గుంతలో పడిపోయారు. అక్కడ పనులు జరుగుతున్నాయని తెలియజేసే ఎలాంటి హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో చీకటిలో గుంత కనిపించలేదు. దీంతో ఆయన ద్విచక్ర వాహనం తో సహా గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రాపోలు గ్రామస్థుడు కృష్ణ మాట్లాడుతూ, "రోడ్డు పనులు చేస్తున్నా కనీస జాగ్రత్తలు తీసుకోలేదు. హెచ్చరిక బోర్డులు ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు" అని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బోయిన్‌పల్లి 119 డివిజన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బాలానగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** బోయిన్‌పల్లి 119 డివిజన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ (రిజిస్టర్ నెం. 161/2023) 2026--2028 కాలానికి సంబంధించి తమ నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించింది. ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నియామకాలు ఏకగ్రీవంగా జరిగాయి. రాబోయే రెండేళ్ల పాటు ఈ కమిటీ సామాజిక బాధ్యతలతో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని బిషప్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు వీరే అధ్యక్షులుగా బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం, ఛైర్మన్ రెవ. సుధాకర్ దయాడి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ రెవ. టి. శ్యామ్ కుమార్, జనరల్ సెక్రటరీ రెవ. టి. వసంత్ కుమార్, కోశాధికారిగా రెవ. ఎం. దాసన్న, జాయింట్ సెక్రటరీ రెవ. బి. శాంసన్, లీగల్ అడ్వైజర్లుగా రెవ. ముత్తు దినకరన్, అసిస్టెంట్ ట్రెజరర్ రెవ. ఎన్. కరుణాకర్, వీరితో పాటు ముఖ్య సలహాదారులుగా రెవ. బి. దేవసహాయం, రెవ. జి. అనిల్ కుమార్, బ్రదర్ లియోనార్డ్ మీగర్, రెవ. జె. ప్రభాకర్ రావు వ్యవహరిస్తారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రెవ. బి. నెహేమియా, రెవ. వి. జయరాజ్, రెవ. ఎన్. విల్సన్, రెవ. పి. ఎజ్రా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం మాట్లాడుతూ, ఈ ఫెలోషిప్ ప్రధానంగా రెండు లక్ష్యాలతో పనిచేస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర భావాన్ని పెంపొందించడం, ఆధ్యాత్మిక క్షేమం కోసం కృషి చేయడంతో పాటు ప్రభుతా నికి, ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం. సామాజిక న్యాయం కోసం, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# శంషాబాద్, కొత్వాల్‌గూడ డివిజన్‌లకు బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా దేవరంపల్లి బుచ్చిరెడ్డి నియామకం

**- బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పని చేయాలి**

**-మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పని చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని శంషాబాద్,కొత్వాల్‌గూడ డివిజన్‌లకు బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా శంషాబాద్ ఆర్‌బీ నగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు దేవరంపల్లి బుచ్చిరెడ్డిని నియమిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తిక్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే నాయకులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఉంటుందని, దేవరంపల్లి బుచ్చిరెడ్డి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శంషాబాద్ సర్కిల్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలతో సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో బుచ్చిరెడ్డి కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కోఆర్డినేటర్ బుచ్చి రెడ్డి మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సబితా ఇంద్రారెడ్డికి, కార్తిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని, కార్యకర్తలందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, కొత్వాల్‌గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల  శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంఛర్ల శ్రీనివాస్,కొత్వాల్ గూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్,నాయకులు సలివెంద్రి వెంకట్ రెడ్డి, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, జయసింహ, గుంటి చరణ్, పెట్రోల్ సాయి గౌడ్, పవిత్ర సాగర్, పరంధాములు, రాచమల్ల రమేష్, బత్తుల మహేష్ యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ పంపిణీ



**తలకొండపల్లి,ఏప్రిల్16 (ప్రజాజ్యోతి);** నిరుపేదలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా ముదిరాజ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్‌లు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను ఇంటి ఫినిషింగ్ కోసం ఆర్థిక స్థోమతతో భాదపడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆయన స్పందించి నిరుపేద ఇంటి ఫినిషింగ్ కోసం తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం అవసరమైన సిమెంట్ బస్తాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా,సర్పంచ్ ధర్మ నాయక్ తదితరులు ఉన్నారు.

# గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

**- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఇంటిగ్రేటెడ్ బీబీఏ కోసం వ్యూహాత్మక కూటమిని ప్రకటించాయి**






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ (ఎన్ఏఏసి ఏ౦౦, కేటగిరీ-×)లో భాగమైన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు హైదరాబాద్‌లోని టి-హబ్,హైటెక్ సిటీలో ప్రధాన కార్యాలయం కలిగిన బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఇంటిగ్రేటెడ్ బీబీఏను అందించడానికి గురువారం అధికారికంగా ఒక వ్యూహాత్మక కూటమిని ప్రకటించాయి. ఈ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్, అధికారిక విద్యా పాఠ్యప్రణాళికను,వాస్తవ ప్రపంచ వెంచర్-బిల్డింగ్ అనుభవాన్ని ఒకే, జాతీయంగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయ డిగ్రీ కిందకు తీసుకువస్తుంది. హైదరాబాద్‌లోని టి-హబ్, హైటెక్ సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఇరు సంస్థల నాయకత్వ బృందాలు,అకడమిక్ హెడ్‌లు,అతిథులు,మీడియా హాజరయ్యారు. భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా దీనిని అధికారికం చేశారు. ఈ భాగస్వామ్యం కింద,గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యా ప్రణాళిక,డిగ్రీ ప్రదాన బాధ్యతను వహించగా, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనుభవపూర్వక అభ్యాస భాగస్వామిగా వ్యవహరిస్తుంది. వెంచర్ నిర్మాణానికి అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలు మరియు నెట్‌వర్క్‌లను విద్యార్థులకు అందించడానికి,బోవర్ ఒక క్రమబద్ధమైన వెంచర్-బిల్డింగ్ లెర్నింగ్ ట్రాక్‌ను అందిస్తుంది. ఇందులో వెంచర్ ల్యాబ్‌లు, అనుభవపూర్వక శిక్షణ, మార్గదర్శకుల అందుబాటు, పెట్టుబడిదారులతో పరిచయం, మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో అనుసంధానం వంటివి ఉంటాయి. ఈ ప్రారంభోత్సవంలో బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన పవన్ అల్లెనా మాట్లాడుతూ... ఈ సహకారం ద్వారా డిగ్రీ మరియు వెంచర్-బిల్డింగ్ ప్రయాణం రెండూ ఏకకాలంలో జరిగే ఒక కార్యక్రమం లభిస్తుందని, ఇది సాంప్రదాయ తరగతి గదికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ అయిన డాక్టర్ రాజా పప్పు, 21వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థకు విద్యార్థులను సిద్ధం చేసే విద్యా ప్రణాళికను అందించడంపై గీతం దృష్టి సారిస్తుందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా,గీతం హైదరాబాద్ క్యాంపస్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.ఎస్. రావు,ఉద్దేశ్యంతో ఆలోచించగల,దృఢ విశ్వాసంతో వెంచర్ చేయగల,పర్యవసానాలతో నాయకత్వం వహించగల పట్టభద్రులను అభివృద్ధి చేయాలనే సంస్థాగత దార్శనికతను వివరించారు. 2026-27 విద్యా సంవత్సరంలో గీతం హైదరాబాద్ క్యాంపస్‌లో 60 మంది విద్యార్థులతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం,మూడు విభిన్న విద్యార్థి వర్గాలకు సేవలందించేందుకు రూపొందించబడింది: తమ సొంత వ్యాపారాన్ని నిర్మించుకోవాలనుకునేవారు, కుటుంబ వ్యాపారాన్ని విస్తరించాలనుకునేవారు, లేదా ఇప్పటికే ఉన్న సంస్థలలో ఉద్యోగ అంతర్గత వ్యవస్థాపక పాత్రలను చేపట్టాలనుకునేవారు. ఈ కూటమి భారతదేశంలో అండర్ గ్రాడ్యుయేట్ వ్యవస్థాపక విద్యాభ్యాసానికి ఒక కొత్త కార్యాచరణ చట్రాన్ని ఏర్పాటు చేస్తుంది,రెండు సంస్థలు ఫౌండర్స్ ట్రాక్ విద్యార్థుల మొదటి బృందాన్ని స్వాగతించడానికి సిద్ధమవుతున్నాయి.